సెప్టెంబర్ 07, 2018

**కోణార్క్ నగర సహకార బ్యాంకు లిమిటెడ్, థానే, మహారాష్ట్ర పై భారతీయ రిజర్వ్ బ్యాంకు జరిమానా విధించింది**

బ్యాంకింగ్ నియంత్రణ చట్టం, 1949 (సహకార సంఘాలకు వర్తించేది) సెక్షన్ 46(4) తో కలిపి, సెక్షన్ 47A(1) లోని అధికారాలను వినియోగించుకొని, సంచాలకులకు సంబంధించిన రుణాలు ఇవ్వడంలో భారతీయ రిజర్వ్ బ్యాంకు యొక్క నిర్దేశాలు/సూచనలు/మార్గదర్శకాలు ఉల్లంఘించినందుకు, కోణార్క్ నగర సహకార బ్యాంకు లిమిటెడ్, థానే, మహారాష్ట్ర పై భారతీయ రిజర్వ్ బ్యాంకు ₹ 5.00 (ఐదు లక్షల రూపాయలు మాత్రమే) జరిమానా విధించింది.

భారతీయ రిజర్వ్ బ్యాంకు జారీచేసిన షో-కాజ్ నోటీసుకు ప్రతిస్పందనగా బ్యాంక్ ఒక లిఖితపూర్వక సమాధానం మరియు మౌఖిక జవాబులు సమర్పించింది. కేసులోని వాస్తవాలను మరియు బ్యాంక్ ప్రత్యుత్తరం పరిశీలించిన తరువాత, ఈ విషయంలో బ్యాంకు యొక్క ఉల్లంఘున వాస్తవమని మరియు జరీమానా విధించదగినదిగా భారతీయ రిజర్వ్ బ్యాంకు నిర్ధారణకు వచ్చింది.

**అనిరుద్ధ డి జాదవ్**

**అసిస్టెంట్ మేనేజర్**

**పత్రికా ప్రకటన సంఖ్య : 2018-2019/577**